మీసేవలకు సర్వర్ డౌన్ సమస్య

- ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాల కోసం తరలి వస్తున్న యువత
- గంటల తరబడి పనిచేయని సర్వర్లు
- సిబ్బందికి, అర్జీదారులకు తప్పని ఇబ్బందులు

అర్వపల్లి: రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు యువత ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాల కోసం మీసేవ కేంద్రాలకు పరుగులు పెడుతోంది. అయితే ఆయా ధ్రువీకరణ పత్రాల కోసం ముందుగా మీసేవ కేంద్రాల్లో ఆన్‌లైన్ చేశాక తహసీల్దార్ కార్యాలయంలో పత్రాలు జారీ చేస్తారు. కానీ ప్రతిరోజూ సర్వర్ డౌన్ సమస్య ఎదురవుతుండడంతో ఇటు మీసేవల్లో గంటల తరబడి జాప్యం జరుగుతోంది. దీంతో నిర్వాహకులు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బందితోపాటు దరఖాస్తుదారులకు ఇబ్బందులు తప్పడం లేదు.

కుప్పలు తెప్పలుగా దరఖాస్తులు

రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులు గత నెల 25 నుంచి స్వీకరిస్తున్నారు. ఈ నెల 4 వరకు దరఖాస్తుల ప్రక్రియ పూర్తికానుండగా సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నందున 14వ తేదీ వరకు దరఖాస్తుల గడువు పొడిగించారు. అయితే పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు మీసేవ కేంద్రాలు, తహసీల్దార్ కార్యాలయానికి వెళ్తున్నారు. కాని సర్వర్‌డౌన్ సమస్య మూలంగా సర్టిఫికెట్ల జారీలో జాప్యం జరుగుతోంది. మీసేవ కేంద్రాల నిర్వాహకులు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది సాయంత్రం పొద్దుగూకే వరకు పనిచేస్తున్నా సర్వర్ సమస్య వేధిస్తోంది. కాగా జాజిరెడ్డిగూడెం మండల వ్యాప్తంగా ఇప్పటికే సుమారు 2వేలకు పైగానే ఆయా ధ్రువీకరణ పత్రాలను జారీ చేశారు. ఇంకా కుప్పలు తెప్పలుగా దరఖాస్తులు వస్తుండడంతో నిర్వాహకులు, సిబ్బంది ఏమిచేయలేని పరిస్థితి. ప్రభుత్వం స్పందించి సర్వర్ డౌన్ సమస్యను తీర్చాలని దరఖాస్తుదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.


దరఖాస్తులు ఆన్‌లైన్ చేస్తున్న ఆపరేటర్లు

తరచూ సర్వర్ డౌన్ అవుతోంది



దరఖాస్తులను ఆన్‌లైన్ చేయడానికి ఉదయం నుంచి రాత్రి వరకు పనిచేస్తున్నాం. ఆన్‌లైన్ చేయడానికి, పత్రాలను డౌన్‌లోడ్ చేయడానికి ఈ రెండిటికి కూడా తరచూ సర్వర్ డౌన్ అవుతోంది. సాంకేతిక సమస్య తీరితే ఆన్‌లైన్ ప్రక్రియ త్వరగా చేయొచ్చు.

– కనుకు సాయి,
మీసేవ కంప్యూటర్ ఆపరేటర్

క్లుప్తంగా

బండరామారం వాసికి ఉగాది పురస్కారం


పురస్కారం అందుకుంటున్న గడ్డం సత్యనారాయణ

తుంగతుర్తి: భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించిన శ్రీవిశ్వావసునామ ఉగాది జీవన సాఫల్య పురస్కారాన్ని తుంగుతర్తి మండలం బండరామారం గ్రామానికి చెందిన గడ్డం సత్యనారాయణ అందుకున్నారు. సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుమల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్పెషల్ గ్రేడ్ కలెక్టర్ డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తించి విపంచి ఫౌండేషన్ ఈ పురస్కారాన్ని అందజేసింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, దరువు అంజన్న, నామోజు బాలచారి పాల్గొన్నారు.

డ్రైవింగ్ లైసెన్స్ లేకుంటే చర్యలు తప్పవు

అర్వపల్లి: డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ట్రాక్టర్లు, ఇతర వాహనాలు నడిపితే చర్యలు తప్పవని అర్వపల్లి ఎస్ఐ సీహెచ్.బాలకృష్ణ హెచ్చరించారు. డ్రైవింగ్ లైసెన్స్, సరైన పత్రాలు లేకుండా సోమవారం ట్రాక్టర్లు నడుపుతున్న పలువురిని పోలీసులు స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి కౌన్సిలింగ్ నిర్వహించారు. మన ఇసుక- మన వాహనం ట్రాక్టర్లను తనిఖీ చేశారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు నిబంధనల ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మేకల రాములు, సిబ్బంది పి.సైదులు, అశోక్, శ్రీను, రమణ, రైటర్ రాజ, రవి తదితరులు పాల్గొన్నారు.

దాత చేయూత అభినందనీయం


వాటర్ డిస్పెన్సర్‌ను అందిస్తున్న దాత

ఆత్మకూర్ (ఎస్): పోలీస్‌స్టేషన్‌కు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బద్దం ప్రవీణ్‌రెడ్డి మంచినీటి డిస్పెన్సర్ అందించడం అభినందనీయమని ఎస్ఐ బి.శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. సోమవారం దాత అందించిన మంచినీటి డిస్పెన్సర్ ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బద్ధం లింగారెడ్డి, ఏఎస్ఐ దస్తగిరి, హెడ్ కానిస్టేబుళ్లు సైరెడ్డి వీరారెడ్డి, మోహన్, లింగయ్య, కానిస్టేబుళ్లు నరేష్, రమేష్, మధురెడ్డి, నవీన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఉపాధిహామీ పనుల పరిశీలన


కొమ్మాలలో ఉపాధి కూలీల హాజరు తీసుకుంటున్న ఎంపీడీఓ గోపి

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండలం కొమ్మాల గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను సోమవారం ఎంపీడీఓ టి.గోపి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు ముదురుతున్న దృష్ట్యా ఉదయం, సాయంత్రం వేళల్లోనే పనులు చేయాలని సూచించారు. కొలతల ప్రకారం వేతనం వస్తుందని చెప్పారు. ముందుగా కూలీల హాజరు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నారాయణమూర్తి, ఫీల్డ్ అసిస్టెంట్ శైలజ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి తోడ్పాటు


ప్రత్యేక పూజలు చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి

నూతనకల్: మండలంలోని మాచనపల్లిలో యాదవుల ఆరాధ్య దైవమైన గంగమ్మతల్లి ఆలయ అభివృద్ధికి తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి సోమవారం ఆలయ కమిటీకి రూ.40వేల ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారులు యాసారపు లింగయ్య, వేల్పుల లింగయ్య, బొల్క లింగయ్య, బండపల్లి సాగర్, గాజుల వెంకటయ్య, పసుల అశోక్ యాదవ్, బొల్క సైదులు, వేల్పుల లింగయ్య, వీరబోయిన లింగయ్య, అవిలయ్య, సురుగు రామచంద్రు, గుండాల పిచ్చయ్య పాల్గొన్నారు.

వైభవంగా రామయ్య పట్టాభిషేకం


పట్టాభిషేకంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ వేణారెడ్డి దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు

తాళ్లగడ్డ (సూర్యాపేట): సూర్యాపేటలోని బొడ్రాయి బజార్‌లో గల శ్రీ వేదాంత భజన మందిరంలో శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీసీతారామచంద్ర స్వామి పట్టాభిషేక మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, సురేఖ దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ధరూరి సింగరాచార్యులు, ధరూరీ రాఘవచార్యులు, మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు, ప్రేమలత ప్రధాన కార్యదర్శి నకరికంటి రాజశేఖర్, హైమావతి, కోశాధికారి సోమ అశోక్, శోభ దంపతులు, కమిటీ సభ్యులు కర్నాటి రవి, కుక్కడపు శ్రీనివాసు, సోమ సుమన్, షీలా శంకర్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


హాజరైన భక్తులు

యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి

- డీఎస్పీ పార్థసారథి

చివ్వెంల: యువత చెడు వ్యసనాలకు దూరగాం ఉండాలని సూర్యాపేట డీఎస్పీ పార్థసారథి అన్నారు. సోమవారం రాత్రి చివ్వెంల మండలం కుడకుడ గ్రామంలో నిర్వహించిన పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం గ్రామంలో కార్డన్ సెర్చ్ నిర్వహించి సరైన ధ్రువపత్రాలు లేని 73 వెహికల్స్ సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐలు వీర రాఘవులు, రాజశేఖర్, ఎస్ఐలు మహేశ్వర్, కనకరత్నం, సిబ్బంది పాల్గొన్నారు.

నాగారం: సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నాగారం ఎస్ఐ ఎం.ఐలయ్య అన్నారు. సోమవారం నాగారం మండలం పసునూర్ గ్రామంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించి మాట్లాడారు. ఆన్‌లైన్ లాటరీలు, బహుమతులు గెలిచారని వచ్చే ఫోన్‌కాల్‌లను ప్రజలు నమ్మవద్దని సూచించారు. ప్రజలు తమ వ్యక్తిగత సమాచారమైన బ్యాంక్ వివరాలు, ఏటీఎం నంబర్లు, ఓటీపీ తదితర వాటిని బహిర్గతం చేయవద్దన్నారు. అపరిచిత వ్యక్తుల నుంచి ఫోన్‌కాల్స్ వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: సైబర్ నేరాలు, ఆన్‌లైన్ బెట్టింగ్, గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలు, రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలని పోలీసు కళాబృందంతో ప్రజలకు అవగాహన కల్పించినట్లు ఎస్ఐ గోపికృష్ణ తెలిపారు. సోమవారం రాత్రి పెన్‌పహాడ్ మండలం దోసపహాడ్‌లో పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ మురళీధర్‌రెడ్డి, కానిస్టేబుల్ లింగయ్య, రామాంజనేయులు, పోలీసు బృందం ఇంఛార్జి యల్లయ్య, గోపయ్య, చారి, కృష్ణ, నాగార్జున పాల్గొన్నారు.


చివ్వెంల : మాట్లాడుతున్న డీఎస్పీ పార్థసారథి

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండలం అడివెంల గ్రామానికి చెందిన పేరెల్లి సతీష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. దీంతో తన స్నేహితులు (అర్వపల్లిలోని పద్మావతి జూనియర్ కళాశాలలో 2012-14లో ఇంటర్ చదువుకున్నవారు) సతీష్ కుటుంబీకులను సోమవారం పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి నివాలుర్పించారు. అనంతరం రూ.11వేల ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బత్తుల వెంకటేశ్వర్లు, పాక వీరేష్‌యాదవ్, మృతుడి స్నేహితులు వెన్నమల్ల యాకయ్య, బోళ్ల సైదులు, జంపాల రవి, జక్కుల మహేష్, మేడెబోయిన శివ, జి.తిరుమలేష్, ఎస్. నాగరాజు, జె.గోవర్దన్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి 'రేఖ' చేయూత

జాజిరెడ్డిగూడెం మండలం అడివెంల గ్రామానికి చెందిన పేరెల్లి సతీష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో రేఖ చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ బోయలపల్లి రేఖ ఆధ్వర్యంలో సోమవారం క్వింటా బియ్యాన్ని మృతుడి కుటుంబీకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు మడ్డి పద్మ, కె. వెంకన్న, వీరయ్య, రవి, నాగరాజు, ఉపేందర్, లతీఫ్, రాములు, సైదులు, గిరిబాబు, వెంకన్న, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.


ఆర్థికసాయం అందించిన అనంతరం సతీష్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న స్నేహితులు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సూర్యాపేట అర్బన్: చెట్ల కొమ్మలు నరకడం, వివిధ మరమ్మతుల్లో భాగంగా మంగళవారం సూర్యాపేట వన్‌టౌన్ పరిధిలోని అంబేద్కర్ నగర్, చింతల చెర్వు, భగత్‌సింగ్ నగర్, తిరుమల నగర్, అమ్మ గార్డెన్ ఏరియా, ఖమ్మం క్రాస్ రోడ్డులో మంగళవారం ఉదయం 9గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ట్రాన్స్‌కో పట్టణ ఏఈ ఆర్.సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

నాగారం పరిధిలో..

నాగారం: నాగారం, ఫణిగిరి సబ్‌స్టేషన్‌ల పరిధిలో నాగారం, వర్ధమానుకోట, ఫణిగిరి, మాచిరెడ్డిపల్లి, మాలిపురం, గుండెపురి, పస్తాల గ్రామాల్లో మంగళవారం ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుదని ఏఈఈ మహేంద్రకుమార్ తెలిపారు.

పెన్‌పహాడ్‌లో..

పెన్‌పహాడ్: పెన్‌పహాడ్ సబ్‌స్టేషన్ పరిధిలో సింగారెడ్డిపాలెం, అనాజీపురం, పొట్లపహాడ్, అన్నారం సబ్‌స్టేషన్ పరిధిలో అన్నారం ఫీడర్ పరిధిలో సాయంత్రం 4గంటల నుంచి 6గంటల వరకు, దూపహాడ్ సబ్‌స్టేషన్ పరిధిలో న్యూబంజారహిల్స్, చీదెళ్ల సబ్‌స్టేషన్ పరిధిలోని చీదెళ్ల, భక్తాళాపురం సబ్‌స్టేషన్ పరిధిలో ధర్మాపురం ఫీడర్లలో ఉదయం 8గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుదని ఏఈ శ్రీనివాస్ తెలిపారు.

అర్వపల్లిలో..

అర్వపల్లి: అర్వపల్లి, జాజిరెడ్డిగూడెం, తిమ్మాపురం, కొమ్మాల గ్రామాల్లో మంగళవారం ఉదయం 7గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ మండల ఏఈ వాస శ్రీకాంత్ సోమవారం తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామానికి చెందిన గుంటి భారతమ్మకు మంజూరైన రూ.60 వేల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి కేసాని రాహుల్ సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుంటి రవి, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

అర్వపల్లి: తమకు మూడు నెలలుగా రావాల్సిన పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని మండల ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్‌లు సోమవారం ఎంపీడీఓ కార్యాలయం వద్ద నిరసన తెలిప్రారు. అనంతరం ఎంపీడీఓ గోపికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జి.శివ, ఫీల్డ్‌అసిస్టెంట్‌లు బుడిగె లింగయ్య, పి.చందు, ఏ.సైదులు, గంగ, సుజాత, శైలజ, మల్లయ్య, ఏడుకొండలు, పరశురాములు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

తుంగతుర్తి: రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం తుంగతుర్తిలో జైబాబు, జై బీం, జై సంవిధాన్ ర్యాలీని ప్రారంభించి అనంతరం బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో డీసీసీడీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ నాయకులు దొంగరి గోవర్ధన్, అనిల్, అజయ్, రాంబాబు, కొండ రాజు, గంగరాజు, నరేష్, మల్లేష్, రమేష్, రాములు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నాగారం: మతతత్వ ఆర్ఎస్ఎస్, బీజేపీతో భారత రాజ్యాంగానికి ముప్పు పొంచి ఉందని జై బాబు, జై భీమ్, జై సంవిదన్ మండల కోఆర్డినేటర్ పానుగంటి నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం నాగారం మండలం పసునూర్ గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


తుంగతుర్తి : ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే సామేల్

ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం


తిరుమలగిరిలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

తిరుమలగిరి (తుంగతుర్తి): ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా తిరుమలగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం స్థానికంగా ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి మల్లెల వందన మాతా శిశు మరణాలు, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ర్యాలీలో డాక్టర్ మణికంఠ, సూపర్‌వైజర్ స్వరూపాకుమారి, పొన్నం విజయ్, రాజు, మహేష్, బ్రహ్మం పాల్గొన్నారు.

అర్వపల్లి: అర్వపల్లిలో పీహెచ్‌సీ వైద్య సిబ్బంది సోమవారం ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. ఈ ర్యాలీలో మండల వైద్యాధికారి డాక్టర్ భూక్యా నగేష్‌నాయక్, సీహెచ్ఓ మాలోతు బిచ్చునాయక్, ఎల్‌టీ.చొక్కయ్య, నర్సింగ్ అధికారి కళమ్మ, గిరిజ, ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతనకల్: ఆరోగ్య సంరక్షణపై ప్రతిఒక్కరూ దృష్టి సారించాలని నూతనకల్ మండల వైద్యాధికారి డాక్టర్ శిరీష అన్నారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నూతనకల్‌లో వైద్య సిబ్బంది నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్ తారమ్మ, ఉషారాణి, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా పూడికతీత

అర్వపల్లి: సూర్యాపేట-జనగామ 365బీ హైవే మరమ్మతు పనుల నిర్వహణకు నిధులు మంజూరైనప్పటికీ అర్వపల్లిలో మురుగు కాలువల మరమ్మతు చేపట్టడం లేదు. దీంతో కాలువలపై వేసిన సిమెంట్ మూతలు పగిలిపోయి ఎక్కడికక్కడ మట్టి, వ్యర్థాలు నిలిచిపోయాయి. దీంతో మురుగుతో ఇబ్బందులు తాళలేక స్థానికులే స్వచ్ఛందంగా కాలువల్లో పూడిక తీస్తూ.. కాలువలపై విరిగిన మూతలను తొలగించి కొత్తగా సీసీ వేయిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత హైవే అధికారులు స్పందించి అన్ని పనులను పూర్తిచేయించాలని కోరుతున్నారు.


అర్వపల్లిలోని సూర్యాపేట రోడ్డులో మురుగు కాలువలో తీసిన పూడిక

జడ్జిని కలిసిన 'బార్' సభ్యులు

చివ్వెంల: సూర్యాపేట బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సోమవారం జిల్లా న్యాయసేధాధికార సంస్థకార్యదర్శి, న్యాయమూర్తి శ్రీవాణిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు కొంపల్లి లింగయ్య, ప్రధాన కార్యదర్శి సుంకరబోయిన రాజు, సభ్యులు గుంటూరు మధు, లతీఫ్, దావుల వీర ప్రసాద్, చంద్రకాంత్, సందీప్, సరిత, శ్రీనాథ్ ఉన్నారు.


న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీవాణితో బార్ అసోసియేషన్ సభ్యులు

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

తుంగతుర్తి: రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తెచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం తుంగతుర్తి, వెలుగుపల్లి, సింగారంతండాలో రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు గుడిపాటి నర్సయ్య, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమలప్రగఢ అనురాధ కిషన్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్‌చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, తహసీల్దార్ దయానందం, ఎంపీడీఓ శేషకుమార్, నాయకులు గోవర్ధన్, జనార్దన్, రామచంద్రారెడ్డి, రవీందర్‌రెడ్డి, రాంబాబు, అజయ్, దాసరి శ్రీను, మల్లేష్, రాజు, పాల్గొన్నారు.

మద్దిరాల: రైతుల పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం మద్దిరాల మండలం రెడ్డిగూడెం గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్, తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, పచ్చిపాల సుమతీవెంకన్న, తాళ్లపల్లి సురేష్‌గౌడ్, కొమ్ము వెంకన్న, బొబ్బిలి వెంకన్న, తహసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, ఏఓ అనిషారూహి, మాజీ సర్పంచ్ బర్సాటి ఉపేందర్ పాల్గొన్నారు.


పర్సాయపల్లిలో..

అర్వపల్లి: పర్సాయపల్లి గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం రాత్రి ఎమ్మెల్యే సామేలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కె.అవిలయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, ఏపీఎం మల్లేష్, దండ వీరారెడ్డి, చైర్మన్ కుంభం అండాలు, వీఓఏ లక్ష్మీ, ఎంపీడీఓ గోపి, ఏఓ గణేష్, గిర్దావర్ వెంకట్‌రెడ్డి, మహరాజు, భద్రారెడ్డి పాల్గొన్నారు.


తుంగతుర్తిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

ఇందిరమ్మ రాజ్యంతోనే అభివృద్ధి

నూతనకల్: ఇందిరమ్మ రాజ్యంతోనే ప్రతి ఒక్కరికీ అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం నూతనకల్ మండలంబక్క హేమ్లాతండాలో ఇందిరమ్మ పథకం ద్వారా మంజూరైన గృహాలకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికైన బక్కహేమ్లాతండాలో 49 ఇళ్లకు శంకస్థాపన చేయడం గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధ, జెన్నారెడ్డి వివేక్‌రెడ్డి, తిరుమలప్రగఢ అనురాధ, నాగం సుధాకర్‌రెడ్డి, పాల్వాయి నాగరాజు, కళ్లెం కృష్ణారెడ్డి, తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావు, ఎంపీడీఓ ఇందిరా పాల్గొన్నారు.


ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

నాణ్యమైన ధాన్యం తెచ్చి మద్దతు పొందండి

- సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

చివ్వెంల: రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సోమవారం చివ్వెంల మండలం వట్టిఖమ్మంపహాడ్, రోళ్లబండం తండా, బద్యాతండా, వాల్యతండా, అక్కలదేవిగూడెం గ్రామాల్లో ఐకేపీ సెంటర్లను ప్రారంభించి మాట్లాడారు. రైతులు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు. రైతులకు మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ధరావత్ వీరన్న నాయక్, మాజీ ఎంపీటీసీ వేములపల్లి వాసుదేవరావు, వెంకన్న, కోటేష్, రాము, గురువయ్య, వెంకన్న, ఆంజనేయులు, అంజయ్య, మల్లేశ్వరి, శిరీష, పద్మ, సుధా, ఈదయ్య, సైదులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

రైతులు దళారులను నమ్మిమోసపోవద్దని పీఏసీఎస్ చైర్మన్ మారినేని సుధీర్‌రావు అన్నారు. సోమవారం చివ్వెంల మండల కేంద్రంతో పాటు పిల్లలజెగ్గుతండా, బి.చందుపట్ల, జి.తిర్మలగిరి, వల్లభాపురం గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆర్.కృష్ణయ్య, ఎంపీడీఓ సంతోష్‌కుమార్, ఏఓ వెంకటేశ్వర్లు, సీఈఓ వాసు, ఏఈఓలు వెంకట్‌రెడ్డి, ప్రియాంక.. బ్యాంకు సిబ్బంది కృష్ణారెడ్డి, మహేందర్, వీరన్న, సందీప్, మహేష్, రైతులు గోవిందారెడ్డి, అప్పిరెడ్డి, మధుకర్‌రెడ్డి, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

రెండు రోజుల్లోనే ధాన్యం డబ్బులు జమ

సూర్యాపేట అర్బన్: ధాన్యం అమ్మిన రైతుల ఖాతాల్లో రెండు రోజుల్లోనే డబ్బులు జమచేస్తామని సూర్యాపేట తహసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట మండలం గాంధీనగర్‌లో సోమవారం పీఏసీఎస్ పిల్లలమర్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏఓ సందీప్, ఏఈఓ స్వాతి, పీఏసీఎస్ సిబ్బంది వెంకటేశ్వర్లు, నాగరాజు, నవకాంత్, వీరయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మద్దతు ధర అందించడమే ధ్యేయం

పెన్‌పహాడ్: రైతులు పండించిన పంటకు మద్దతు ధర అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పెన్‌పహాడ్ తహసీల్దార్ లాలు అన్నారు. సోమవారం పెన్‌పహాడ్ మండలం అనాజీపురం, మహ్మదాపురం గ్రామాల్లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీపీఎం ఆంజనేయులు, మార్కెట్ డైరెక్టర్లు మిడిమేలపు దామోదర్‌రెడ్డి, అడ్డి కేశవులు, ఏపీఎం అజయ్‌నాయక్, ఏఓ అనిల్‌కుమార్, ఏఈఓలు సంధ్య, మురళి, సంఘబంధం అధ్యక్షురాలు అన్నమేరి, వీఓఏలు ధనలక్ష్మి, విజయ, ఇన్‌చార్జి సీసీ ఆశా తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్)లో..

ఆత్మకూర్ (ఎస్): ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూర్(ఎస్) పీఏసీఎస్ చైర్మన్ కొనతం సత్యనారాయణరెడ్డి అన్నారు. సోమవారం ఆత్మకూర్(ఎస్) మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మేడిపల్లి హరికిషోర్ శర్మ, మండల వ్యవసాయ శాఖ అధికారి దివ్య, డిప్యూటీ తహసీల్దార్ హరిచంద్ర ప్రసాద్, డైరెక్టర్లు భద్రాచారి, దావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


చివ్వెంల: వట్టిఖమ్మంపహాడ్‌లో కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వేణారెడ్డి


చివ్వెంల : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ సుధీర్‌రావు


సూర్యాపేట అర్బన్ : గాంధీనగర్‌లో కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి


పెన్‌పహాడ్ : అనాజీపురంలో ధాన్యం కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ లాలు


ఆత్మకూర్(ఎస్)లో కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ కొనతం సత్యనారాయణరెడ్డి